# వైఎస్ఆర్-అన్నమయ్య

# వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

గురువారం 17 ఏప్రిల్ 2025


## స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పిగా ఎన్.సుధాకర్



**కడప ఏప్రిల్ 16, ప్రభాతవార్త :**
స్పెషల్ బ్రాంచ్ నూతన డి.ఎస్.పి గా ఎన్.సుధాకర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లా ఎస్.పి శ్రీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. 1991 లో పోలీస్ శాఖలో ఎస్.ఐ గా ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఉమ్మడి జిల్లాలోని పుల్లంపేట, ఓబులవారిపల్లె, చిట్వేల్, వేముల, వేంపల్లి, చక్రాయపేట, కొండాపురం తో పాటు పలు పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వర్తించారు. సి.ఐ గా పదోన్నతి పొందిన అనంతరం తిరుపతి విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్, బనగానపల్లి సర్కిల్, అదోనీలలో విధులు నిర్వహించారు. డి.ఎస్.పి గా పదోన్నతి పొంది ఎస్.సి ఎస్టీ సెల్ విభాగం లో నెల్లూరు, అన్నమయ్య జిల్లాలో పనిచేశారు. ఇటీవల రాజంపేట డి.ఎస్.పి గా పనిచేస్తూ బదిలీలలో భాగంగా కడప స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి గా విధుల్లో చేరారు. తన సర్వీస్ లో అత్యుత్తమ సేవలందించినందుకు అనేక రివార్డులతో పాటు 2010 సం లో సేవా పతకం తో పాటు 2022 సం.లో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఉత్తమసేవా పతకం అందుకున్నారు.

## అంతర్ జిల్లాల బదిలీలు చేపట్టాలి

### నోబుల్ టీచర్స్ అసోసియేషన్

**రాయచోటి ఏప్రిల్ 16 ప్రభాతవార్త**



రాష్ట్రంలో వివిధ కేడర్ లో జిల్లా పరిషత్ మరియు మున్సిపల్ పాఠశాలలో పని చేయుచున్న ఉపాధ్యాయులకు అంతర్ జిల్లాల బదిలీలు చేపట్టాలి అని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొండూరు శ్రీనివాసరాజు, బొనిగల హైమారావులు స్కూల్ ఎడ్యుకేషన్ JD Services పయ్యావుల పార్వతికి వినతి పత్రం సమర్పించారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయులు వారి కుటుంబాలకు దూరంగా ఉన్నారని, భార్య భర్తలు కొన్ని సంవత్సరాలుగా వారి పిల్లలకు దూరంగా ఉండటం దృష్ట్యా వెంటనే ఈ వేసవి సెలవులలో బదిలీలు చేపట్టాలని కోరారు. అలాగే మోడల్ స్కూల్స్ లో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు ఈ వేసవి సెలవులలో బదిలీలు చేపట్టాలని కోరారు. పార్వతి సానుకూలంగా స్పందించారు.

# రైతులు వేసిన ఉచ్చులో చిక్కుకొన్న చిరుతపులి

### గంటల తరబడి నరకయాతన పడి మృత్యువాత... అధికారుల నిర్లక్ష్యంతోనే మృతి అంటూ నిరసనలు

**మదనపల్లె ఏప్రిల్ 16 ప్రభాతవార్త :**
అడవి జంతువుల నుండి వ్యవసాయ పంట పొలాల సంరక్షణకోసం రైతులు వేసిన కంచె, వేటగాళ్ళు వేసిన ఉచ్చులో చిరుతపులి చిక్కుకొంది. గంటల తరబడి ఉచ్చులోనే చిరుతపులి



ఉచ్చులో చిక్కుకొన్న చిరుత

కొట్టుమిట్టాడుతూ మృత్యువాత పడింది. సుమారు 7గంటల పాటు చిరుత ఉచ్చులోనే ఉండి ఆహారం, నీరు లేక మృత్యువాత పడిందని గ్రామస్థులు చెబుతున్నారు. అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే చిరుత మృతి చెందిందని గ్రామస్థులు, సిపిఎం నాయకులు ఘటనా స్థలం వద్ద నిరసనలు వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలిలావున్నాయి. మదనపల్లె రూరల్ మండలం పొన్నూటి పాలెం వ్యవసాయ పొలాల వద్ద రైతులు వేసిన ఉచ్చులో బుధవారం తెల్లవారుజామున చిరుతపులి చిక్కుకొంది. హార్సిలీహిల్స్ నుంచి ఆహారం కోసం చిరుత ఈ ప్రాంతానికి వచ్చి ఉచ్చులో చిక్కుకొన్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ విషయాన్ని ఉదయాన్నే గ్రామస్థులుసంబంధిత అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. చిరుత చేసిన భీకరమైన గాండ్రింపులు, అరుపులతో గ్రామస్థులు భయాందోళన చెందారు. వెంటనే అటవీశాఖ అధికారులు అన్నమయ్య జిల్లా సబ్‌డిఎఫ్ శ్రీనివాసులు, ఫారెస్టు రెయింజ్ అధికారి జయప్రదరావు, డిఆర్ఓ మదన్‌మోహన్, ఎస్ఎస్ఓ సుధాకర్‌లు స్థానిక పోలీసులు, రెవెన్యూ, పశుసంవర్ధకశాఖ అధికారులతో చిరుత చిక్కుకొన్న సంఘటన స్థలం వద్దకు వెళ్ళారు. ఉచ్చువద్ద నుంచి చిరుతను ప్రాణాలతో కాపాడేందుకు విశ్వప్రయత్నాలు చేశారు. తిరుపతి నుంచి చిరుతను భంధించే నిపుణులు వచ్చినా కనీసం తన ప్రాణాలను కాపాడేందుకు ప్రయత్నాలు చేయలేదని పలువురు చెబుతున్నారు. తుపాకిలో మత్తు ఇంజక్షన్ ఇచ్చి స్పృహలోకి నింపాలని అధికారులు చేసిన ప్రయత్నం ఫలించలేదు. మత్తు ఇంజక్షన్ పంపకముందే ఉచ్చులో చిక్కుకొన్న చిరుత విలవిలలాడుతూ మృత్యువాతపడింది. చిరుత గంటల తరబడి ఉచ్చులో ఇరుక్కోవడం వల్ల దాహంతో విలవిలలాడి మృతి చెందిందని గ్రామస్థులు చెబుతున్నారు. మృతి చెందిన చిరుత నిండు గర్భిణీగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మృతిచెందిన చిరుత మృతదేహాన్ని ప్రత్యేకవాహనంలో మదనపల్లె అటవీశాఖ కార్యాలయానికి తీసుకువచ్చారు. అక్కడ నుంచి పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లెలోని వెటనరి ఆసుపత్రికి తీసుకువచ్చారు. పోస్టుమార్టం చేసిన డాక్టర్లు చిరుత కడుపులో రెండు పిల్లలు ఉన్నట్లు గుర్తించారు. చిరుత పిల్లలను కూడా పోస్టుమార్టంలో చిరుత కడుపులోనుంచి బయటకు తీశారు.



చిరుత కడుపులో ఉన్న చిరుత పిల్లలు

సకాలంలో అటవీశాఖ అధికారులు చిరుతను ప్రాణాలతో కాపాడి ఉంటే చిరుతతో పాటు పిల్లలు కూడా సురక్షంగా ఉండేవన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే చిరుత ఘటనాస్థలంలోనే మృతి చెందిందని గ్రామస్థులతో పాటు సిపిఎం జిల్లాకార్యదర్శి శ్రీనివాసులు ఘటనా ప్రాంతంలో నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ అటవీప్రాంతంలో సంచరిస్తున్న చిరుత ఉచ్చుకు చిక్కుకుంటే దానిని కాపాడడంలో అధికారుల వైఫల్యం కళ్ళకు కట్టినట్లు కనపడుతోందని ఆరోపించారు. చిరుతను కాపాడలేకపోయిన అధికారులు అదే చిరుత జనవాసాల్లోకి వచ్చి ఉంటే పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఇటీవల పొన్నేటిపాళెం, చీకలుబైలు తదితర ప్రాంతాల్లో చిరుతబారిన పడి గొర్రెలు, ఆవులు, మేకలు చనిపోయిన విషయం అధికారుల దృష్టికి వచ్చినా, చిరుత సంచారం ఉందని తెలిసినా ఏ మాత్రం చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్న అటవీశాఖ అధికారులపై చర్యలు



చిరుత మృతదేహం

తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



మృతి చెందిన చిరుతను తెస్తున్న దృశ్యం



## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని సాధించాలి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త**



విద్యతోపాటు విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో వాటిని సాధించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. బుధవారం రాయచోటి కలెక్టరేట్ నందలి తన ఛాంబర్ లో పీలేరు శ్రీ చైతన్య విద్యార్థులు ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ వారు నిర్వహించిన పోటీ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గ్రాండ్ ప్రైజ్ (లాప్ టాప్) టాబ్ ,మరియు ఫస్ట్ ప్రైజ్ తో పాటు గోల్డ్ మెడల్స్ సాధించిన పీలేరు శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులను కలెక్టరు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికి వారు సాధించిన ల్యాప్ టాప్, ట్యాబ్, గోల్డ్ మెడల్ మరియు సర్టిఫికెట్లను బహుకరించి అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సురేష్, ఆర్ఐ శ్రీధర్, ప్రిన్సిపాల్ సుమన్ గౌడ్,అకడమిక్ కోఆర్డినేటర్ రవికుమార్, డీన్ జానకిరామ్, ప్రైమరీ ఇంచార్జి సునంద తదితరులు పాల్గొన్నారు.

## తప్పులు లేని ఓటర్ల జాబితా సిద్ధం చేయాలి

### స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాఘవేంద్ర

**పీలేరు ఏప్రిల్ 16 ప్రభాతవార్త :**
రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తప్పులు లేని ఓటరు జాబితా సిద్ధం చేయడానికి అందరి సహకారం అవసరమని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాఘవేంద్ర అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, నియోజకవర్గం తహసీల్దార్లు, ఎన్నికల ఉప తహసీల్దార్లు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల్లో 1200 ఓట్లు మించకుండా ఓటరు జాబితా సిద్ధం చేయాలని అయిన చెప్పారు... నియోజకవర్గ పరిధిలో ఇలాంటివి 20 పోలింగ్ కేంద్రాలున్నాయని ఆయన. తెలిపారు. ఓటరు నమోదు నిరంతర ప్రక్రియని ఆయా బూత్ లెవల్ అధికారులను సంప్రదించి "తొలగింపు, మార్పులు, చేర్పులకు దరఖాస్తులు ఏచేసుకోవాలని ఆయన సూచించారు. పీలేరు. తహసీల్దార్ భీమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాఘవేంద్ర

# అన్నదాతల సంక్షేమం కోసమే మినీ గోకులాల నిర్మాణం

### చంద్రన్న సారథ్యంలో రాజంపేటకు మంచి రోజులు... టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 16 ప్రభాతవా ర్త**
పాడి రైతుల సంక్షేమం కోసమే మినీ గోకులాల నిర్మాణం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం చేపడుతున్నట్లు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. మినీ గోకులాలతో రైతులకు ఆర్థిక భరోసా కూడా లభిస్తుందని పేర్కొన్నారు. మండలంలోని మేకవారిపల్లి లో అట్టహాసంగా మినీ గోకులాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గోమాతలకు ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రన్న సారధ్యంలో రాజంపేటకు మంచి రోజులు వచ్చాయని అన్నారు. ప్రతి టిడిపి నాయకుడు ,కార్యకర్త కలసికట్టుగా పనిచేసి రాజంపేటలో టిడిపి గౌరవం నిలబెడదామని, ప్రతిపక్షాలను మట్టి కరిపించి రాజంపేట లో టిడిపి జెండా ఎగరాలంటే అభివృద్ధి , సంక్షేమం ప్రతి గ్రామంలో కనిపించాలని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజంపేట అభివృద్ధికి స్పష్టమైన హామీ ఇచ్చారని,కలిసికట్టుగా పనిచేసి టిడిపి గౌరవం నిలబెడుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామీణ అధ్యక్షుడు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, సురేంద్ర నాయుడు, గన్నె సుదర్శన్,బాపనయ్య నాయుడు, ఎస్వీ రమణ, దొంతం శివ ,గొల్లపూడి శివ నారాయణ చౌదరి, నాగినేని నాగేశ్వర్ నాయుడు, కళాధర్ ,దగ్గుపాటి వెంకటేశ్వర్లు, అంజి తదితరులు పాల్గొన్నారు.




మేకవారిపల్లెలో మినీ గోకులం ప్రారంభిస్తున్న జగన్మోహన్ రాజు


'వార్త' కు వార్షికోత్సవ శుభాకాంక్షలు

'వార్త' జాతీయ దినపత్రిక వార్షికోత్సవ శుభ సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి, పత్రికా విలేకర్లకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు

బి. మునెయ్య
ఇంటిగ్రేటెడ్ హాస్టల్ వార్డెన్

విజయమ్మ
వార్డెన్, ఎస్సీ గర్ల్స్ హాస్టల్-1

వెంకటేశ్వరమ్మ
వార్డెన్, ఎస్సీ గర్ల్స్ హాస్టల్-2

బాలుడు
వార్డెన్, ఎస్సీ బాలుర హాస్టల్-1


ఇటీవల విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో కడప ఎన్జీవో కాలనీ లోని నారాయణ ఒలంపియాడ్ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 470 కి 462 మార్కులు సాధించిన గోవిందు గారి వెంకట చందు ను మంగళవారం ఉదయం కళాశాలలో డీన్ చంద్ర కిషోర్ మరియు ప్రిన్సిపల్ మురళీమోహన్ పూల బొకేతో అభినందించడం జరిగింది,




'వార్త' దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించి రెండు తెలుగు రాష్ట్రాలలో చెరగని ముద్ర వేసుకున్న జాతీయ దినపత్రిక వార్తకు వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యినికి, విలేకరులకు, సిబ్బందికి శుభాకాంక్షలు...

గంగాధర్ రెడ్డి
గాయిత్రి ట్రాన్స్‌పోర్ట్
ఉలవలపల్లె
పెండ్లిమర్రి

రాజు
ఎ.పి.ఎం.
వెలుగు
సి.కె.దిన్నె మం॥.

సుజాత
ఎం.ఇ.ఓ.,
పెండ్లిమర్రి

డా॥ ప్రసాద్
పి.హెచ్.సి.
పెండ్లిమర్రి



'వార్త' కు వార్షికోత్సవ శుభాకాంక్షలు

'వార్త' జాతీయ దినపత్రిక వార్షికోత్సవ శుభసందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి, పత్రికా విలేకర్లకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు



పోరెడ్డి విశ్వనాథ్ రెడ్డి
గ్రామ సర్పంచ్
అంగళ్ళు గ్రా॥, కురబలకోట మం॥.

టి. ఉదయ్‌కుమార్
గ్రామ పంచాయతీ సెక్రటరి,
అంగళ్ళు గ్రా॥, కురబలకోట మం॥.



'వార్త'కు వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించి రెండు తెలుగు రాష్ట్రాలలో చెరగని ముద్ర వేసుకున్న జాతీయ దినపత్రిక వార్తకు వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యినికి, విలేకరులకు, సిబ్బందికి శుభాకాంక్షలు...



ఎన్. ప్రసాద్
వార్డన్,
బీసీ బాలుర వసతి గృహం,
బద్వేల్.

పి.మధుసూధన్ రెడ్డి
వార్డన్,
బాలుర కాలేజి వసతి గృహం,
బద్వేల్.

బి.లక్ష్మిదేవి
వార్డన్,
ఎస్సీ-1 బాలికల వసతి గృహం,
బద్వేల్.

సుభాష్ చంద్ర
వార్డన్,
ఎస్సీ-1 బాలుర వసతి గృహం,
బద్వేల్.

హరిక్రిష్ణ
వార్డెన్,
ఎస్సీ-2 బాలుర వసతి గృహం,
బద్వేల్.

# ఉపాధి కూలీలకు అందని వేతనాలు

- కూలీలకు తాగునీరు కరవే - కొత్తసంగటిపల్లె పంచాయతీలో నామమాత్రంగా పనులు

పెండ్లిమర్రి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:

గ్రామ ప్రజలు, కూలీలు పనుల కోసం వలసలు వెళ్లకుండా కేంద్ర ప్రభుత్వం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టింది. అయితే కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించడంలో విఫలమైనట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. కూలీలకు తాగునీరు, నీడ, మజ్జిగ తదితర వాటిని ఇవ్వడం లేదు. అలాగే 3 నెలలుగా వేతనాలు రాలేదని ఈ నేపథ్యంలో ఉపాధి హామీ పనులపై కూలీలు మక్కువ చూపడం లేదు. ఈ క్రమంలో పనులకు రావడానికి కూలీలు సముఖత చూపడం లేదు. పెండ్లిమర్రి మండలంలోని 19 గ్రామ పంచాయతీల్లో ఉపాది పథకం కింద కూలీలు ఏటా 2 నుంచి 3వేల మంది లోపు పనులు చేసేవారు. పనులు జనవరి నుంచి జూన్ వరకు బాగా జరుగుతాయి. ఆరు నెలల కాలంలో వ్యవసాయం, ఇతర కూలీ పనులు జరగవు. దీంతో ఉపాధి హామీ పనులపై అవగాహన కల్పించి కూలీల సంఖ్య పెంచాల్సి ఉంది. అంతేకాకుండా వేసవిలో కూలీలకు అదనంగా పనిదినాలు, వేతనాలు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచుతున్నాయి. దీంతో ఉపాధి సిబ్బంది క్షేత్రస్థాయిలో రైతులకు అవసరమైన పనులు గుర్తించి చేయాల్సి ఉంది. ప్రజలకు అవసరమైన పనులు చేపడితే కూలీల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. పెండ్లిమర్రి మండలంలో దాదాపు ఉపాధి కూలీలు కేవలం కొన్ని గ్రామాల్లో మాత్రమే ఉపాధి పనులు జరుగుతున్నాయి. కొన్ని పంచాయతీల్లో కొంత మందితో మాత్రమే పనులు చేయడం జరుగుతోంది. దీన్ని బట్టి చూస్తే ఉపాధి సిబ్బంది పనితీరు ఏ స్థాయిలో ఉందో మండలంలో అర్థమవుతుంది.

### బకాయిలతో కూలీలు రావడం లేదు

పనులు చేసిన కూలీలకు కూలీ వేతనాలు రావాల్సి ఉంది. సక్రమంగా ఇవ్వకపోవడంతో కూలీలు పనులకు రావడానికి ఆసక్తి చూపడం లేదు. కూలీల సంఖ్య పెంచేందుకు వేతనాలు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఉపాధి అధికారులు తెలుపుతున్నారు. వ్యవసాయ పనులకు వెళ్తే కూలీ సాయంత్రానికి ఇవ్వడంతో ఆ పనులకు వెళ్లేందుకే ఆసక్తి చూపుతున్నారు.

### నామమాత్రంగా కూలీ పనులు

ఉపాధి హామీ పథకంలో భాగంగా రాష్ట్రంలో పనిచేసే కూలీలకు తాగునీరు, మజ్జిగ, ఫస్ట్ ఎయిడ్ కిట్, నీడ వంటి వసతులు కల్పించాల్సి ఉంది. ఈ వసతులు ఉపాధి సిబ్బంది కల్పించాల్సి ఉంది. కానీ ఎక్కడే కానీ కూలీలకు ఈ వసతులు కల్పించడం లేదు. కూలీలే తమ వెంట నీటి సీసాలు తెచ్చుకుంటూ ఎండకు ఎండుతూ పనులు చేస్తున్నారు.

## అగ్నిమాపక వారోత్సవాల్లో ప్రమాదాలపై మహిళలకు అవగాహన



మైదుకూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:

అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మూడో రోజు ఇంచార్జ్ ఫైర్ ఆఫీసర్ బి. సత్యరాజు ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బందితో బద్వేల్ రోడ్డు అగ్నిమాపక కేంద్రం నుండి బయలుదేరి కరపత్రములు పంచుతూ చౌడేశ్వరి నగర్ చేరుకొని అక్కడ ఉన్న ప్రజలకు కరపత్రాలు పంచి ఎల్పిజి గ్యాస్ అగ్ని ప్రమాదంలో జరిగినప్పుడు ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేస్తూ మంటలు ఆర్పడానికి ఎలా చేయాలనే దానిపై విధానంపై స్థానిక మహిళలకు అవగాహన కల్పించి ధైర్యంగా ఎలా ఎదుర్కోవాలో చూపించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, అగ్రిమాపక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## క్యాంపస్ ఇంటర్వ్యూలో లయోలా విద్యార్థులు

పులివెందుల,ఏప్రిల్ 16,ప్రభాతవార్త:

పట్టణంలో స్థానిక లయోలా డిగ్రీ కళాశాలలో బుధవారం జరిగిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో లయోలా కలశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. లయోలా డిగ్రీ కళాశాలలో ప్రస్తుతం మూడవ సంవత్సరం చదువుతున్న విద్యా విధ్యార్థులకు అంధరికి ఆల్ డిక్సన్ కంపెనీ వారు మరియు బెంగళూరు కి చెందిన ఆల్ డిగి టెక్ వారు మూడవ సంవత్సరం చదువుతున్న విధ్యార్థిని, విద్యార్థులందరికి ఇంటర్వ్యూ లు నిర్వహించారు. తద్వారా విద్యార్థులలో నైపుణ్యాలు గుర్తించి ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాఖల ప్రిన్సిపల్ జోజి రెడ్డి మాట్లాడుతూ క్యాంపస్ ఇంటర్వ్యూలకు మొత్తం 170 మంది హాజరు కాగా వారిలో నైపుణ్యాలను ప్రతిభను పరిశీలించి ఆల్ డిక్సన్ కంపెనీ 50 మంధికి మరియు ఆల్ డిగి టెక్ కంపెనీ 15 మందిని ఎంపిక చేశారు అని ఎంపిక అయిన వారందరికీ త్వరలో విద్యార్థుల యొక్క ఇ మెయిల్ కి ఆఫర్ లెటర్స్ పంపడం జరుగుతుంద న్నారు.ఈ కార్యక్రమం కళాశాల కరస్పాండెంట్ ఆంటోనీ సామి, వైస్ ప్రిన్సిపల్ వన , ఐక్యూ ఏ సి

## త్రాగునీటి సమస్యపై అత్యవసర సమావేశం





సుండుపల్లి, ఏప్రిల్16, ప్రభాతవార్త:

మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో సుధాకర్ రెడ్డి అధ్యక్షతన త్రాగునీటి సమస్యపై పంచాయతీ కార్యదర్శుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశమునకు అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యదర్శి తమ గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని పల్లెలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎక్కడైనా త్రాగునీటి సమస్య ఉంటే యుద్ధ ప్రాతిపదికన సమస్య పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సమీక్ష సమావేశం విజయవంతం చేయండి

పీలేరు ఏప్రిల్ 16 ప్రభాతవార్త:



మహాజన నేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి మరియు అనుబంధ సంఘాల ఉమ్మడి చిత్తూరు జిల్లా ల సంస్థాగత నిర్మాణం మరియు సమీక్ష సమావేశాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ అన్నమయ్య జిల్లా సీనియర్ నాయకులు, ఎం ఎస్ పి పీలేరు నియోజకవర్గం ఇన్చార్జి గండికోట వెంకటేష్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పర్యటన ను విజయవంతం చేయడం లో భాగంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాల మాదిగల ఆత్మీయ సన్నాహక సమావేశాలను జయప్రదం చేయడానికి గాను. ముఖ్య అతిథులుగా ఎం ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వై.కె విశ్వనాథ్ మాదిగ ఎం ఎస్ పి జాతీయ నాయకులు సొట్ట నరేంద్ర బాబు మాదిగ, ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకృష్ణ మాదిగలు హాజరవుతున్నారని కావున ఈనెల 18వ తేదీ పీలేరు నియోజకవర్గ కేంద్రం పీలేరు టౌన్ టిటిడి కళ్యాణ మండపం నందు ఉదయం 11 గంటలకు జరుగు మాదిగల ఆత్మీయ సన్నాహక సమీక్షను ఉమ్మడి చిత్తూరు జిల్లాల తో పాటు పీలేరు నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులందరూ డ్రెస్ కోడ్‌తో హాజరై జయప్రదం చేయాలని తెలియజేశారు.

## సెలవుల సందర్భంగా బెంగళూరుకు ప్రత్యేక బస్సులు

బద్వేల్ , ఏప్రిల్16, ప్రభాతవార్త

గుడ్ ఫ్రైడే,శనివారం, ఆదివారం. వరుస పురస్కరించుకొని బద్వేలు ఆర్టీసీ డిపో వారు ప్రయాణీకుల సౌకర్యార్థం బెంగళూరు నుండి బద్వేలు కు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సర్వీసులు ఏర్పాటు చేసినట్లు ఆర్టిసి డీ ఎం నిరంజన్ బుధవారం తెలిపారు . ఈ స్పెషల్ సర్వీసులు నేటి రాత్రి బెంగళూరు నుంచి 22.55 గంటల నుంచి బెంగళూర్ కు(సర్వీస్ 94175,) రిజర్వేషన్ సౌకర్యం కల్పించారు.అలాగే.రెగ్యులర్ సర్వీసెస్ 22.45 (సర్వీస్ 6208),23.30 (సర్వీస్ 6223) అలాగే శుక్రవారం తెల్లవారి నాలుగున్నర గంటలకు ఐదున్నర గంటలకు కూడా బద్వేలు రిజర్వేషన్ కౌంటర్ నుండి బద్వేల్ రిజర్వేషన్ కౌంటర్ నుండి రిజర్వేషన్ చేసుకొనే సౌకర్యం కల్పించ బడినది. కాబట్టి బెంగళూరు నుండి బద్వేలుకు రిజర్వేషన్ కావలసిన వారు పైన తెలుపబడిన సమయాలలో బద్వేల్ రిజర్వేషన్ కౌంటర్ లో రిజర్వేషన్ చేసుకో వచ్చు. త్వరపడండి. రిజర్వేషన్ కౌంటర్ నెంబర్ 8886090136 భాస్కర్ . (ఫోన్ పే నెంబర్ కూడా ఇదే. ) ఇంటి వద్ద నుండే ఫోన్ పే ద్వారా కూడా రిజర్వేషన్ చేసుకోండి. వాట్సప్ లో టికెట్ పంపుతారు. ఈ అవకాశాన్ని బద్వేల్ మరియు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 9959225779 నెంబర్ ను సంప్రదించాలన్నారు.

## బ్యాంకర్లు సహకరించాలి

కడప, ఏప్రిల్ 16 : ప్రభాతవార్త:

ప్రభుత్వం నిర్ధేశించుకున్న లక్ష్యాల సాధనకు బ్యాంకర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన ప్రత్యేక డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (దీదిది) బ్యాంకర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో.. జిల్లాలోని అన్ని బ్యాంకులకు ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిర్దేశించిన పలురకాల ఋణ లక్ష్యాలపై ఆయా బ్యాంకుల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... 2025 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి కార్పొరేషన్ ద్వారా అర్హులైన నిరుద్యోగులకు వివిధ రకాల సెక్టార్ల ద్వారా ఉపాధి అవకాశాలను కల్పించేందుకు సబ్సిడీ రుణాలను అందిస్తోందన్నారు. అందులో భాగంగా పరిశ్రమల రంగం, ట్రాన్స్పోర్ట్ సెక్టార్, వ్యవసాయ రంగం విభాగాలలో 828 యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మొత్తం యూనిట్లకు రూ 34.40 కోట్లు లక్ష్యం నిర్దేశించడం జరిగిందన్నారు.

## క్షేత్ర సహాయకుల సమస్యలు పరిష్కరించాలి



చాపాడు. ఏప్రిల్ 16. ప్రభాతవార్త..

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న క్షేత్ర సహాయకులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు క్షేత్ర సహాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను తెలుపుతూ మండల పరిషత్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా 2016 వ సంవత్సరం నుండి నేటి వరకు ఒక రూపాయి వేతనం పెంచకపోవడంతో పాటు, ఏ స్థాయిలో ఉద్యోగిగా గుర్తించకపోవడం, చులకన భావంతో చూడడంతోపాటు తప్పని పరిస్థితులలో తదుపరి కార్యాచరణ చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. అదే విధంగా మాయొక్క 19 సంవత్సరాల సర్వీసును గుర్తించి గ్రామపంచాయతీ ఉద్యోగులుగా గుర్తించి విధులను క్రమబద్ధీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మనోహర్ రెడ్డి, శివశంకర్ రెడ్డి, టీవీ రమణ పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఐటీలో ఘనంగా ఫేర్‌వెల్‌డే





ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:

సాయి రాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో ఎంబీఏ ఫేర్‌వెల్‌డే ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజంగా ఇది మీ అందరికి ఒక మంచి శుభ దినమని మొదటి సంవత్సరం విద్యార్థులు రెండవ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించడం అభినందించదగ్గ విషయమన్నారు. ఈ రెండు సంవత్సరాలలో మీరు నేర్చుకున్న విద్యను మీ జీవితంలో ఎదగడానికి ఉపయోగించుకోవాలని మీరు ఏ సంస్థలో పని చేసినా మీ జూనియర్లకు సపోర్ట్ చేస్తూ మీరు సక్సెస్ సాధించాలన్నారు. ఎంబీఏ హెచ్ఓడీ షబానాబీ మాట్లాడుతూ మేనేజ్‌మెంట్, ప్రిన్సిపల్ మరియు వైస్ ప్రిన్సిపల్ సహ హెచ్ఓడీల సంపూర్ణ సహకారంతో నేను నా హెచ్ఓడీ బాధ్యతను నిర్వహించడం జరుగుతున్నదని చెప్పడానికి గర్వపడుతున్నానన్నారు. వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.వెంకటేశ్వరరెడ్డి, హెచ్ఓడీలు మాట్లాడుతూ మీ భవిష్యత్తును మంచి నిర్ణయాలతో ఎంచుకొని సమాజానికి మీ తల్లిదండ్రులకు గౌరవం తెచ్చే విధంగా ఉండాలన్నారు. సీనియర్ విద్యార్థి మహిత మాట్లాడుతూ ఈ 2 సంవత్సరాలలో చాలా జ్ఞాపకాలను నింపుకొని అలాగే నాకు చక్కటి విద్యను అందించిన అధ్యాపకులకు, హెచ్ఓడీలకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఈ కళాశాలను వదిలి వెళ్లిపోతున్నందుకు బాధగా ఉందన్నారు. ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వవీర కల్యాణ్‌రెడ్డి ఈ సందర్భంగా మీరందరూ జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఫేర్వెల్‌డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులు పాటలు, నృత్యాలతో సీనియర్లకు వీడ్కోలు పలికారు.

## జిల్లా యంత్రాంగానికి అభినందనలు. జిల్లా కలెక్టర్








కడప, ఏప్రిల్ 16 : ప్రభాతవార్త:

ఒంటిమిట్ట శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలను ప్రణాళికాబద్ధంగా, బాధ్యతాయుతంగా, నిబద్ధతతో కల్యాణ ఘట్టాన్ని అంగరంగ వైభవంగా విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన జిల్లా అధికారులు, అధికార యంత్రాంగానికి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అభినందనలు తెలియజేశారు. తితిదే యంత్రాంగ సమన్వయంతో.. ఒంటిమిట్ట సీతారాముల కళ్యాణోత్సవ విజయవంతంలో కీలక పాత్ర పోషించిన జిల్లా యంత్రాంగాన్ని అభినందిస్తూ బుధవారం సాయంత్రం శిల్పారామంలో.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అభినందన సభను ఏర్పాటు చేశారు. ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 11వ తేదీన ఒంటిమిట్ట శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలను ప్రణాళికాబద్ధంగా, బాధ్యతాయుతంగా, నిబద్ధతతో నిర్వహించడంలో జిల్లా యంత్రాంగం కీలక పాత్ర వహించారని చెప్పుకోవడం గర్వంగా వుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు దంపతులు ప్రత్యక్షంగా కళ్యాణోత్సవంలో పాల్గొనడం, వేలాది మంది భక్త జనానికి ఎలాంటి కొరత లేకుండా సౌకర్యాలు కల్పించడంలో తితిదే అధికారులను సమన్వయం చేసుకుంటూ.. కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడంలో జిల్లా యంత్రాంగం, రెవెన్యూ, పోలీసు యంత్రాంగం కృషి అభినందనీయం అన్నారు. ఇదంతా ఒక్కరి వల్ల మాత్రమే పొందిన విజయం కాదని, అన్ని శాఖల ఉమ్మడి సహకారంతో సాధ్యం అయిందన్నారు. అంతే కాకుండా.. కళ్యాణోత్సవం విజయవంతం చేయడంలో విజయవంతం అయ్యామని సంతోషిస్తూనే.. ఏవైనా చిన్న పొరపాట్లు కూడా జరిగి ఉంటే ఆ అనుభవాలను కూడా గుర్తుంచుకొని.. భవిష్యత్ కార్యక్రమాల్లో వాటిని పునరావృతం కాకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు.కళ్యాణోత్సవంలో భక్తులకు కావాల్సిన అన్ని రకాల మౌలిక, కనీస వసతులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయడంలో.. అధికారులు, సిబ్బంది కృషి ప్రశంసనీయం అన్నారు. ముఖ్యంగా జేసీ అదితిసింగ్, జిల్లాకు చెందిన నలుగురు ఆర్డీవోలు, డిప్యూటీ కలెక్టర్లు, మరికొందరు ఉన్నతాధికారులు ఎంతో బాధ్యతగా విధులు నిర్వహించడం ప్రశంసనీయం అన్నారు..... జేసీ అదితిసింగ్ మాట్లాడుతూ... అన్ని శాఖల సమన్వయ సహకారాలను అందిపుచ్చుకుంటూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో స్థాయిలో అంగరంగ వైభవంగా జరిగిన సీతారాముల కళ్యాణోత్సవంలో ఎలాంటి చిన్నపాటి పొరపాట్లు లేకుండా చక్కగా నిర్వహించిన జిల్లా యంత్రాంగానికి అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. .... జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నియంత్రణ, అతితక్కువ భద్రతా బలగాలు నిర్వహణలో.. కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయడం గర్వాంగా ఉందన్నారు. భద్రతా ఏర్పాట్లు, శానిటేషన్, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు, తాగునీరు, భక్తులకు అన్నప్రసాదాలు, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ కంట్రోల్, ఆర్టీసీ రవాణా సౌకర్యం, సూచిక బోర్డులు, కంట్రోల్ రూం ఏర్పాటు, సీసీ కెమెరాలు, విద్యుత్, అగ్నిమాపక వాహనాలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, మెడికల్ వంటి అత్యవసర సేవలు.. మొదలైన అన్ని అంశాల్లో జిల్లా యంత్రాంగం చేపట్టిన కృషి అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు కళ్యాణోత్సవంలో వారి అనుభవాలను పంచుకోవడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికారులు వారి కుటుంబ సభ్యులతో కలిసి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని.. ఉల్లాసంగా గడిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, కడప, జమ్మలమడుగు, పులివెందుల, బద్వేలు ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చిన్నయ్య, చంద్రమోహన్, కెఎంసి కమీషనర్ మనోజ్ రెడ్డి, జెడ్పి సీఈవో ఓబులమ్మ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుండె వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

వేంపల్లె: ఏప్రిల్ 16 (ప్రభాత వార్త):



గుండె సంబంధిత వ్యాధుల పట్ల అప్రమత్తతో ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడుకోవచ్చని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్ఎఫ్ బాషా అన్నారు. ప్రస్తుత కాలంలో గుండెపోటు సంభవించి ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం వేంపల్లె పట్టణంలోనీ గండిరోడ్డులో చికెన్ దుకాణదారుడైన ఓ యువకుడు కార్డియాక్ అరెస్ట్ కు గురై మృతి చెందిన విషయం తెలిసిందనన్నారు. చాలా మంది గ్యాస్ట్రిక్ సమస్య అంటూ ఏమరుపాటుతో మందుల దుకాణాల్లో మెడిసిన్ తీసుకుంటున్నారని, వైద్యులను సంప్రదించకూడా తీసుకోవద్దని సూచించారు. వయసుకు తేడా లేకుండా ప్రతి ఒక్కరూ గుండె సంబంధిత కొలెస్ట్రాల్, ఇసిజీ తదితర పరీక్షలు చేయించుకోవడం మంచిదన్నారు. మానసిక ఒత్తిడి తగ్గించుకొని తగిన విశ్రాంతి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిరోజు వ్యాయామం, యోగా, నడకకు తగిన సమయం కేటాయించాలని, ఆహారపు దుర అలవాట్లు, ధూమపానం, మద్యపానం ఉన్న వారికి రిస్క్ ఎక్కువ ఉంటుందని తెలిపారు. మనిషి జీవనానికి ఆరోగ్యం ఎంతో ప్రాముఖ్యమైందని వెల్లడించారు. వీటిపై శ్రద్ధ చూపాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన డిఎస్పి భావన



ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు నియోజకవర్గం పరిధిలోని రాజుపాలెం పోలీస్ స్టేషన్ ముందర రాజుపాలెం ఎస్సై కత్తి వెంకటరమణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మంచినీటి చలివేంద్రాన్ని బుధవారం ప్రొద్దుటూరు డిఎస్పి భావన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రజలకు వివిధ పనుల మీద మండల కార్యాలయాలకు వచ్చే వారికి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం శుభ పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.





## రాజంపేట మున్సిపల్ కమిషనర్‌గా శ్రీనివాసులు

రాజంపేట అర్బన్, ఏప్రిల్ 16 ప్రభాతవా ర్త

రాజంపేట మున్సిపల్ కమిషన్ గా జి. శ్రీనివాసులును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 309 జారీ చేసింది. ఇక్కడ పనిచేస్తున్న నాగేశ్వర రావును రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా విధి నిర్వహణ నిర్వర్తించడంతో సస్పెన్షన్ చేసిన విషయం తెలిసిందే. దీంతో ఇక్కడకు కర్నూల్ మున్సిపల్ కార్పొరేషన్ లోన్ ట్రీ ఇన్స్పెక్టర్గా పనిచేస్తున్న జి శ్రీనివాసులును నియమించారు. రేపు ఆయన బాధ్యతలు చేపడతారని సమాచారం. గతంలో శ్రీనివాసులు డోన్, పెనుకొండ శానిటరీ ఇన్స్పెక్టర్గా పని చేశారు.

## సంహారక మందులు పిచికారి

ఒంటిమిట్ట ఏప్రిల్.16 (ప్రభాతవార్త)

మండల గ్రామాల్లో దోమల ప్రాబల్యం ఎక్కువ అవుతున్న నేపథ్యంలో ప్రజా ఆరోగ్య దృష్ట్యా ఒంటిమిట్ట మండలం మంటపం పల్లి ,మారయ్య గారి పల్లి, అచ్చంపేట, మల్లంపేట, ఆర్సి పల్లి, గ్రామాల్లో ప్రజలను మండల వైద్యాధికారులు బుధవారం అప్రమత్తం చేసి సీజన్లో వస్తున్న వ్యాధులపై అవగాహన కల్పిస్తూ దోమల నివారణకు చర్యలు చేపట్టాలని సలహాలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా గ్రామాల్లోని ఇళ్లల్లో దోమల నివారణకు క్రిమిసంహారక మందులు పిచికారి చేయడం జరిగింది. అలాగే ఈనెల 18వ తేదీ 19వ తేదీ చింత రాజుపల్లి పరిధిలోని చేనువారి పల్లి, కోమిటిపల్లి ,బోటి కిందపల్లి పత్రపల్లి, గ్రామాల్లో పర్యటించి అధికారులు దోమల నివారణకై చేపట్టవలసిన జాగ్రత్తలను క్షుణ్ణంగా తెలియజేసి ఇళ్లలో దోమల నిర్మూలనకై క్రిమి సంహారక మందులను సిబ్బందితో పిచికారి వేయించనున్నట్లు ప్రజలతో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు సుబ్బరాయుడు, సిద్ధవటం సబ్ యూనిట్ ఆఫీసర్, ఒంటిమిట్ట వైద్యశాల సూపర్వైజర్ భాష, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## మజ్లిస్‌ఎజామియా మసీదు నిర్వహణ కమిటీ నియామకం

ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

పట్టణంలోని మజ్లిస్ ఏ జామియా మసీదు నిర్వహణకు కమిటీని ఏర్పాటు చేసి కమిటీ అధ్యక్షులుగా పసపల మహబూబ్ బాషాను నియమించారు. ఈ సందర్భంగా కడప వక్ఫ్ ఇన్స్పెక్టర్ వసీం అక్రమ్ జామియా మసీదు స్థిరచరాస్తులను రికార్డులను కొత్తగా ఏర్పాటు అయిన కమిటీ అధ్యక్షులు మహబూబ్ బాషా కు కమిటీ సభ్యుల సమక్షంలో అప్పగించారని అధ్యక్షులు మహబూబ్ బాషా తెలిపారు. ఏపీ వక్ఫ్ బోర్డు ఉత్తర్వుల మేరకు అధ్యక్షులుగా పసపల మహబూబ్ బాషా, ఉపాధ్యక్షులుగా వడ్ల బాబా భాష, కార్యదర్శిగా బేపారి ఆరిఫ్ అహ్మద్ కోశాధికారిగా షేక్ దాదా పీర్, సభ్యులుగా ఉప్పలూరు సర్ఫరాజ్ హుస్సేన్, ముల్లా నజీరుద్దీన్, మల్లెల షేక్ మహమ్మద్ గౌస్ పీర్, తంగేడుపల్లి షేక్ మైనుద్దీన్, తుపాలి సయ్యద్ మహమూద్ భాష, వారపాకుల షేక్ అబ్దుల్లా, వడ్ల షేక్ నిజాముద్దీన్ లను నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. 2022 లో అప్పటి కడప వక్ఫ్ ఇన్స్పెక్టర్ అప్పటి మేనేజింగ్ కమిటీ నుండి స్వాధీనం చేసుకున్న మజ్లిస్ జామియా ఎ మసీద్ నిర్వహణకు తిరిగి కొత్త నిర్వహణ కమిటీని ఏర్పాటు చేసి తమకు అప్పగించడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటినుండి ఇప్పటినుండి సదరు మసీదు బాధ్యతలను నూతన కమిటీ చేపట్టి మసీదును అన్ని విధాల అభివృద్ధి పరిచి మసీదులో భక్తాదులకు అవసరమైన భక్తాదులకు అవసరమైన సౌకర్యములు కల్పించి వారి మన్ననలు పొందేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కమిటీ ఏర్పాటు కావడానికి సహకరించిన ఏపీ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మాత్యులు ఎన్ఎండి ఫరూక్, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి మరియు ఏపీ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ లకు కమిటీ తరఫున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో మసీదు అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులతో పాటు సయ్యద్ అబ్దుల్ మాలిక్ మోజన్ సనావుల్లా షేక్ రియాజుద్దీన్ మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



GOVERNMENT OF ANDHRA PRADESH
Municipal Administration Department
BADVEL MUNICIPALITY

| Sl.No. | e-Procurement Notice | Name of Grant | Number of Works | Estimate Contract Value (In Lakhs) |
|---|---|---|---|---|
| 1 | 01 to 19/2025-26/E1 | General Fund | 19 | 196.24 |
| 2 | 20 to 23/2025-26/E1 | 15th FCG | 4 | 41.66 |
| | TOTAL | | 23 | 237.90 |

Bid document download Start Date & time 21.04.2025 05.00 PM
Bid document download End Date & time 05.05.2025 05.00 PM
Bid submission closing Date & time 05.05.2025 05.30 PM
Contact : Further details can be seen @e-procurement market place at https://www.tender.apeprocurement.gov.in
Contact : Deputy Executive Engineer (8179611207), Commissioner (9959555838)

Commissioner
Badvel Muncipality

## మున్సిపల్ కార్మికుల రెండవ రోజు నిరస న

### 62 ఏళ్లకు రిటైర్మెంట్ కల్పించాలని డిమాండ్




మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

రాజంపేట అర్బన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు సిఐటియు మున్సిపల్ కార్మికుల ఆధ్వర్యంలో రాజంపేట మున్సిపల్ ఆఫీస్ వద్ద రిటైర్మెంట్ వయసు 62 ఏళ్లకు పెంచాలని డిమాండ్ చేస్తూ రోజు నిరసన కొనసాగింది. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చిట్వేల్ రవికుమార్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఆప్కాస్‌లో పనిచేస్తున్న కార్మికులకు కొత్త ప్రభుత్వం కాంట్రాక్ట్ విధానాన్ని కొనసాగించాలని నిర్ణయించడం అన్యాయమన్నారు. దీనివల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కొత్తగా 60 సంవత్సరాలు దాటిన కార్మికులను తొలగించాలనే నిర్ణయం దుర్మార్గమన్నారు. మున్సిపల్ కార్మికులు చేసే పనులు ఎంతో కష్టమైనవని, వారిని వట్టి చేతులతో ఇంటికి పంపిస్తే జీవనోపాధి కష్టమవుతుందని రవికుమార్ పేర్కొన్నారు. తొలగించాలనుకుంటే మున్సిపల్ కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగం, పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పివి రమణ, జిల్లా కోశాధికారి లక్ష్మీదేవి, రాజంపేట మున్సిపల్ యూనియన్ నాయకులు ప్రసాదు, ప్రమీలమ్మ, రమణమ్మ, రెడ్డయ్య, కోటయ్య, జి.రమణ, కోదండమ్, సుబ్బు, తదితరులు పాల్గొన్నారు.

## మహాసభల గోడపత్రాల ఆవిష్కరణ

రాజంపేట అర్బన్, ఏప్రిల్ 16 ప్రభాతవా ర్త



గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్

అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 17వ జాతీయ మహాసభల గోడ పత్రాలను రాజంపేట కాకతీయ కళాశాలలో రాజంపేట మున్సిపల్ చైర్మన్, కాకతీయ విద్యాసంస్థల అధినేత పోలా శ్రీనివాసరెడ్డి బుధవారం సిపిఐ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అఖిల భారత యువజన సమైక్య 1959 మే 3 తేదీన ఆవిర్భవించిందని, ఆనాటి నుంచి నేటి వరకు యువత భవిష్యత్తు కోసం ఎన్నో ఉద్యమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలు రాష్ట్రంలోనీ తిరుపతిలో మే 15 16 17 18 జరగబోతున్నాయని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ దార్ల రాజశేఖర్, జక్కల వెంకటేష్, భారత కమ్యూనిస్టు పార్టీ రాజంపేట నియోజకవర్గం కార్యదర్శి శివ రామకృష్ణదేవరా, ఏఐవైఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు శెట్టిపల్లి పెంచలయ్య ఆటో యూనియన్ లీడర్ నాగేశ్వరరావు, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య ప్రొద్దుటూరు విద్యార్థుల ప్రభంజనం

ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:



జాతియ స్థాయిలో జరిగిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సర్చ్ ఒలింపియాడ్ తుది ఫలితాలలో శ్రీ చైతన్య ప్రొద్దుటూరు విద్యార్థులు విజయ దుందుభి మోగించారని శ్రీ చైతన్య స్కూల్ ఏజిఎం నాగిరెడ్డి ఒక తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరుకు చెందిన శ్రీ చైతన్య విద్యార్థులు గ్రాండ్ ప్రైజ్ కింద ఐదుగురికి లాప్టాప్ లు, మొదటి బహుమతి కింద 9 మందికి ట్యాబ్లు, మరియు రెండవ బహుమతికి 7మందికి, మూడవ బహుమతి 14 మందికి ,నాలుగో బహుమతి 15 మందికి, ఐదవ బహుమతి 15 మందికి, మరియు కన్సోలేషన్ ప్రైస్, గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికెట్లు 618 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రాండ్ ప్రైజులు ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు నాల్గవ, ఐదవ బహుమతులు గెలుపొందిన విద్యార్థులను తల్లిదండ్రులను ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి కో ఆర్డినేటర్ మురళీధర్, ప్రిన్సిపల్ రహమతుల్లా, వినోద్ కుమార్, కీర్తన, హైందవి, తమాలి, రమేష్, డీన్లు, ఇన్చార్జీలు పాల్గొని గెలుపొందిన వారికి అభినందనలు తెలిపారు.

## స్పందన సుబ్బరామిరెడ్డికి పలువురి పరామర్శ

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 16 ప్రభాతవార్త :



స్పందన స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత శెట్టిపల్లె సుబ్బరామిరెడ్డిని ప్రొద్దుటూరుకు చెందిన పలువురు ప్రముఖులు పరామర్శించారని సుబ్బరామిరెడ్డి తనయుడు స్పందన అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఇటీవల హైదరాబాద్ లో శస్త్రచికిత్స చేయించుకున్న సుబ్బరామిరెడ్డిని మంగళవారం రాత్రి ప్రొద్దుటూరుకు తీసుకునివచ్చామని ఈ నేపథ్యంలో బుధవారం మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, ప్రముఖ వ్యాపారస్థుడు వంకదారి వీరభద్రయ్య, విశ్వ హిందూ పరిషత్ జిల్లా ప్రముఖ్ మల్లికార్జున రావు, అరబిందో పాఠశాల కరస్పాండెంట్ కాశీ ప్రసాద్ రెడ్డి తదితరులు స్థానిక సూపర్ బజార్ రోడ్డులోని తమ స్వగృహంలో కలిసి పరామర్శించారని, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారని వివరించారు.

## అబ్బురపరిచిన అగ్నిమాపక విన్యాసాలు


మదనపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త.



అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మూడవ రోజు మదనపల్లి అగ్నిమాపక సిబ్బంది నిర్వహించిన విన్యాసాలు ప్రజలను అబ్బురపరిచాయి. బుధవారం అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బెంగళూరు బస్టాండ్‌లో అగ్నిమాపక విన్యాసాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అగ్నిమాపక అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతల కారణంగా అగ్నిప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు సంభవిస్తే వెంటనే 101 కు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం అగ్నిమాపకకేంద్రం నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ చిత్తూరు బస్టాండ్ సర్కిల్, టౌన్ బ్యాంక్ సర్కిల్, బెంగళూరు బస్టాండ్ సర్కిల్ మీదుగా సాగింది. ప్రజలకు అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి శివప్ప, అగ్నిమాపక సిబ్బంది, పోలీస్ శాఖ అధికారులు, మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## సైబర్ సెక్యూరిటీ పరిశోధనలకు పీహెచ్డీ లో పట్టా

పులివెందుల, ఏప్రిల్16, ప్రభాత వార్త:



పట్టణంలోని జెఎన్టీయూ కళాశాలలో పనిచేస్తున్న రఘునాథ్ కుమార్ బాబుకు సైబర్ సెక్యూరిటీలో పరిశోధన చేసినందుకు గానూ పీహెచ్డీ లో పట్టా లభించింది. జెఎన్టీయూ కళాశాలలోని అసిస్టెంట్ ప్రొఫెసర్గా పనిచేస్తున్న రఘునాథ్ కుమార్ బాబు పనిచేస్తూ చెన్నైలోని బిగ్ డేటా విత్ సైబర్ సెక్యూరిటీలో గత నాలుగేళ్లుగా పీహెచ్డీ చేస్తున్నాడు. సైబర్ సెక్యూరిటీ పరిశోధనలు చేసినందుకుగాను ఈనెల 15వ తేదీన పీహెచ్ డీ పట్టా ఇవ్వడం జరిగిందని అసిస్టెంట్ ప్రొఫెసర్ రఘునాథ్ కుమార్ బాబు తెలిపాడు, ప్రొఫెసర్ రఘునాథ్ బాబును కళాశాల అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే డెంగీ నియంత్రణ సాధ్యం



మదనపల్లి క్రైమ్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త.

దోమల ద్వారా వ్యాప్తి చెందే డెంగీ, మలేరియా, ఫైలేరియా, చికెన్‌గున్యా, మెదడువాపు వంటి జ్వరాలను ప్రజల భాగస్వామ్యంతోనే నియంత్రించగలమని హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, సబ్ యూనిట్ అధికారి కళీలుల్లాఖాన్ లు తెలిపారు. బుధవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు సి.టి.ఎమ్. ప్రాథమిక ఆరోగ్య పరిధిలోని కొత్తపేట, బసినికొండ ప్రాంతాల్లో ప్రజలకు, విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విద్యాధికారి మహమ్మద్ రఫీ మాట్లాడుతూ జ్వరాలు ప్రజారోగ్యానికి ప్రమాదకరమన్నారు. వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే రక్త పరీక్షలు చేయించుకుని సకాలంలో చికిత్స పొందాలని సూచించారు. నివారణ చర్యల్లో భాగంగా ఇంటి పరిసరాల పరిశుభ్రత, చెత్తను దూరంగా వేయడం, పందులను గ్రామానికి దూరంగా ఉంచడం, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించడం, నీటి నిల్వలపై మూతలు ఉంచడం, దోమతెరలు వాడటం, కిటికీలకు మెష్ అమర్చడం, సాయంత్రం వేపాకు పొగ వేయడం, లైట్లు వేసినప్పుడు తలుపులు మూసివేయడం వంటి చర్యలు చేపట్టాలన్నారు. గర్భవతులు, బాలింతలు, చిన్న పిల్లలు, వృద్ధులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వేసవిలో నీటి నిల్వల వల్ల దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ ఫ్రైడే డ్రై డే పాటించాలన్నారు. అనంతరం ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సి.టి.ఎమ్. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఉపాధ్యాయులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండలం అభివృద్ధికి కృషి చేయండి



పెద్దమండెం ఏప్రిల్ 16 ప్రభాతవార్త

అధికారాలు మారిన ప్రభుత్వాలు మారిన మండలాల అభివృద్ధి కి ప్రాముఖ్యత ఇవ్వాలని ఎంపీపీ పూర్ణచంద్రిక అన్నారు బుధవారం మండల స్థాయి సర్వసభ్య సమావేశం ఎట్టకేలకు పోలీసుల నిర్బంధంలో జరిగింది. గతం మూడు సభ్య సమావేశాలు కూటమి ప్రభుత్వం అడ్డుకోవడంతో వాయిదాలు పడిన విషయం తెలిసిందే ఈరోజు జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన రాష్ట్రం మండల స్థాయి లో అభివృద్ధి పనుల్లో జాప్యం చేయకుండా చూడాలని అధికారుల కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు తమ తమ పనులపై చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజా ప్రతిన నిధుల ముందు వివరించారు హౌసింగ్ ట్రాన్స్కొ లలో పనుల్లో కొంచెం జాప్యం జరుగుతుందని అరికట్టాలని అధికారులను సర్పంచులు కోరారు. తాసిల్దార్ సయ్యద్ అహ్మద్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను స్పందిస్తూ రెండు రోజుల్లో పనులు పూర్తి చేస్తున్నామని అన్నారు. ఎంపీడీవో శ్రీధర్ మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రజా సమస్యలను సచివాల సిబ్బందితో పరిష్కరిస్తున్నామని ఈ వేసవిలో పలుచోట్ల పంచాయతీ సెంట్రల్ లలో చలివేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పంచాయతీ అభివృద్ధి పనులకు ఏకగ్రీవ ఆమోదం

### సర్పంచ్ గద్దె మోష, కార్యదర్శి రామకృష్ణ వెల్లడి


ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



మండలం గోపవరం పంచాయతీ అభివృద్ధి పనులకు ఏకగ్రీవంగా వార్డు సభ్యులు ఆమోదం తెలిపినట్లు సర్పంచ్ మోషే కార్యదర్శి రామకృష్ణ లు వెల్లడించారు. బుధవారం సర్పంచ్ గద్దె మోష అధ్యక్షతన గోపవరం పంచాయతీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గద్దె మోష కార్యదర్శి రామకృష్ణలు మాట్లాడుతూ పంచాయతీ సర్వ సభ్య సమావేశంలో అజెండాలో పొందుపరిచిన అన్ని అభివృద్ధి పనులకు ఆమోదం తెలపడం సంతోషకరమన్నారు. సర్వ సభ్య సమావేశంలో సర్పంచ్ తో కలిసి 16 మంది వార్డు సభ్యులు పాల్గొన్నారని తెలిపారు. అజెండాలో పొందుపరిచిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన మొత్తం 23 అంశాలను వార్డు సభ్యులు ఆమోదం తెలిపారన్నారు. ప్రధానంగా పంచాయతీ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ ఆహ్వానంగా ఉండడంతో మురుగు నీటి కాలువలు ఏర్పాటు చేసేందుకు సభ ఆమోదం తెలిపిందన్నారు అలాగే నీటిపారుదల శాఖకు సంబంధించిన మైలవరం ఉత్తర కాలువలో డ్రైనేజీ కాలువలు కలవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ మేరకు ప్రజలు హైకోర్టులో పిటిషన్ వేయగా హైకోర్టు ఉత్తర్వుల మేరకు మైలవరం ఉత్తరం కాలువ లోని సిల్టును తొలగించేందుకు పనులు చేపట్టనున్నట్లు వారు తెలిపారు.

## విగ్రహ ప్రతిష్టకు రూ.1.50లక్ష వితరణ

మదనపల్లె ఏప్రిల్ 16 ప్రభాతవార్త :




చెక్కును అందజేస్తున్న దృశ్యం

మదనపల్లె రూరల్ మండలం చిప్పిలి పాలేటి గంగమ్మ నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి పిఎస్ఆర్ గ్రూప్ చైర్మెన్ పిసి.శివశంకర్‌రెడ్డి, పిసి.లక్ష్మీప్రసన్నలు రూ.1.50లక్షలు వితరణ చేశారు. పాలేటి గంగమ్మ భక్తసంఘం అధ్యక్షులు ఎన్.విశ్వనాథ్‌రెడ్డికి బుధవారం వారు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ పిసి.శివశంకర్‌రెడ్డి కుటుంబానికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేలలా ఉండాలని కోరారు. పాలేటి గంగమ్మ భక్తసంఘం వారిని అభినందించారు. గతంలో కూడా పిఎస్ఆర్ గ్రూపు సంస్థ వారు చిప్పిలి వాలీబాల్ టోర్నమెంటుకు కూడా పెద్దమొత్తంలో నగదును వితరణచేయడం జరిగింది. ఈకార్యక్రమంలో రవీంద్రారెడ్డి, చిప్పిలి గ్రామస్థులు పాల్గొన్నారు.

## అవినీతి విఆర్ఓపై చర్యలు తీసుకోవాలి

మదనపల్లె ఏప్రిల్ 16 ప్రభాతవార్త :

మదనపల్లె రూరల్ మండలం కొత్తవారిపల్లెలో విధులు నిర్వహిస్తున్న అవినీతి విఆర్ఓపై చర్యలు తీసుకోవాలని బివైఎస్ ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బివైఎస్ అధ్యక్షులు పునిత్ మాట్లాడుతూ విఆర్ఓ మదనపల్లె తహశీల్దార్ కార్యాలయంలో ఏళ్ళ తరబడి పనిచేస్తూ పెద్దఎత్తున అవినీతికి పాల్పడి కోట్లాదిరుపాయలకు పడగలెత్తారన్నారు. ఈ విఆర్ఓపై శాఖాపరమైన చర్యలు తీసుకొని వాస్తవాలు నిగ్గు తేల్చాలన్నారు. గతంలో అంకిశెట్టిపల్లి, బొమ్మనచెర్వు గ్రామ పంచాయితీల్లో విఆర్ఓగా పనిచేసేటప్పుడు అనేక అవినీతి కార్యక్రమాలకు పాల్పడ్డారన్నారు. గత తహశీల్దార్ విచారణ జరిపించి కలెక్టరేట్‌కు సరెండర్ చేయడం జరిగిందన్నారు. రాజకీయ పలుకుబడితో మళ్ళీ అతను మదనపల్లెలో విదులు నిర్వహిస్తూ అనేక అవినీతి కార్యక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. విఆర్ఓ అక్రమ ఆస్తులపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బివైఎస్ నాయకులు సురేష్, ఆది, శశికుమార్, హరి, శ్రీనివాసులు, వినయ్, ద్వారక, జిలానిబాషా, మురళీ తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

మదనపల్లె ఏప్రిల్ 16 ప్రభాతవార్త :



నిరసన వ్యక్తంచేసున్న దృశ్యం

ఆప్కాస్‌లో పనిచేస్తున్న మున్సిపల్ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. బుధవారం మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఓ 36ప్రకారం వేతనాలు రూ.21 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంఖ్యను పెంచి పనిభారం తగ్గించాలన్నారు. మృతి చెందిన కార్మికుల కుటుంబలో ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలని సమాన పనికి, సమానవేతనం ఇవ్వాలన్నారు. పెండింగ్‌లోని బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. పదవీవిరమణ పొందిన కార్మికులకు బెనిఫిట్స్ ఇవ్వకపోవడం తీవ్ర అన్యాయం అన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల అధికారుల తీరు మార్చుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు క్రిష్ణమూర్తి, చలపతినాయుడు, సాంబశివనాయక్, రామక్రిష్ణ, గోపాల్, శ్రీరాములు, క్రిష్ణప్ప, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ ధ్యేయం

ముద్దనూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:



మండలంలోని కొలవలి, ఉప్పలూరు మరియు యామవరం గ్రామాల్లో వ్యవసాయ పనిముట్ల కొరకు దరఖాస్తు చేసుకుని రాయితి(సబ్సీడీ) పోను రైతు వాటా డబ్బులు చెల్లించిన రైతులకు సస్య రక్షణ విభాగం క్రింద వారికి పవర్ స్ప్రేయర్లు అందించినట్లు మండల వ్యవసాయ అధికారి వెంకట క్రిష్ణారెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు రాయితీ పనిముట్లను తీసుకున్న వారు దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. వ్యవసాయమును లాభ సాటిగా మార్చడమే ప్రభుత్వ ఆలోచన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ విహెచ్ ఏ యస్.వెంకట రమణ, యన్. రామ సుందర్ రెడ్డి, బి.గంగయ్య పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

కురబలకోట ఏప్రిల్ 16 ప్రభాతవార్త




మండలం అంగళ్ళు గ్రామంలోని విశ్వం డిగ్రీ కళాశాలలో Alumni meet 2025 ఘనంగా జరిగినట్లు ప్రిన్సిపాల్ సి. రఘునాథరెడ్డి తెలిపారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన బి.స్సీ, బి.కామ్, బిబిఎ మరియు బిసిఏ విద్యార్థులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వారి జ్ఞాపకాలను మరియు అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సి. రఘునాథరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులే తన బలమని, విద్యార్థులు ప్రస్తుత టెక్నాలజీకి అనుగుణంగా నైపుణ్యాలను పెంచుకోవాలని కోరారు. విశ్వం విద్యా సంస్థల చైర్మన్ మలిపెద్ది ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు కళాశాలలో వర్కషాప్స్, సెమినార్స్ నిర్వహించాలని, ప్రస్తుత విద్యార్థులకు కూడా నైపుణ్యాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు లక్ష్మి నారాయణ, రెడ్డి శేఖర్, బావజాన్, శివప్రసాద్, అనురాధ, అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచమవేద మహాభారతానికి రూ.50 వేలు విరాళం

గాలివీడు, ఏప్రిల్ 16(ప్రభాతవార్త):



పంచమవేద మహాభారతం కార్యక్రమానికి ప్రభుత్వ ఉపాధ్యాయులు బుక్కపట్నం సుబ్బరాయుడు, జానకీదేవి రూ.50 వేలు విరాళంగా అందించారు. బుధవారం మండలంలోని అరవీడు గ్రామం పాతపాలెంలో నిర్వహిస్తున్న పంచమవేద మహాభారతం కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది రోజులుగా అత్యంత వైభవగా మహాభారతంలోని అద్భుతమైన ఘట్టాల గురించి ప్రజలకు కళ్లకు కట్టినట్లుగా కళాకారులు ప్రదర్శించడం అభినందనీయమన్నారు. ఇలాంటి ఇతిహాసాల ద్వారా ప్రజలు నైతికత విలువలు, సంస్కృతిని బలోపేతం చేయడంలో సహాయపడుతుందని స్పష్టం చేశారు.

## మే 10న జాతీయ లోక్ అదాలత్

కడప లీగల్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ మరియు ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వచ్చే నెల 10వ తేదీ శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని కడప మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి, ఇన్‌ఛార్జి చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎల్.వెంకటేశ్వరరావు, సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబాఫకృద్దీన్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. మరింత సమాచారం కోసం 08562-258622 సంప్రదించవచ్చున్నారు.

## కందుకూరి వీరేశలింగం గొప్ప సంఘ సంస్కర్త

వేంపల్లి: ఏప్రిల్ 16 (ప్రభాత వార్త):



స్వర్గీయ వీరేశలింగం పంతులు గొప్ప సంఘ సంస్కర్త, రచయిత, నవ్యాంధ్ర వైతాళికుడని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి కొనియాడారు. స్వర్గీయ కందుకూరి 177 వ జయంతిని కాంగ్రెస్ నాయకులు బుధవారం వేంపల్లి లో ఘనంగా నిర్వహించారు. సాహిత్యాన్ని శక్తివంతమైన ఆయుధంగా చేసుకుని బాల్య వివాహాలు, స్త్రీల పట్ల వివక్ష, అవిద్య, అవినీతి, సాంఘిక దురాచారాలను రూపుమాపుటకు కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని శ్లాఘించారు. స్త్రీ విద్యను, వితంతు వివాహాలను ప్రోత్సహించారు. సంఘ సంస్కరణలతో పాటు తెలుగు భాష అభివృద్ధికి కృషి చేశారన్నారు. గద్య తిక్కనగా పేరు గాంచారు. ఈ జయంతి కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు డాక్టర్. సుబ్రమణ్యం, రామకృష్ణ, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, బద్రి, నాగరాజు, రమణ, వినయ్, వెంకటేష్, మాస్ తదితరులు పాల్గొన్నారు.

## చోరీలపై ప్రజల అప్రమత్తంగా మెలగండి

ముద్దనూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:



పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి సమీపంలో బుధవారం నాడు కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సీఐ దస్తగిరి తమ సిబ్బందితో కలిసి అనుమానిత వాహనాలను, ద్విచక్ర వాహనదారులను పరిశీలించి రికార్డులను తనిఖీ నిర్వహించారు. కమలాపురం మండల పరిధిలో చైన్ స్నాచింగ్ ఘటనలు చోటు చేసుకోవడంతో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండి వారి విలువైన వస్తువులను ఇంటిలో ఉంచరాదని బ్యాంకు లాకర్ వంటి సేఫ్టీ ప్రదేశాలలో భద్రపరచుకోని జాగ్రత్తగా ఉంచుకోవాలని, శుభకార్యాలకు వెళుతున్న వారు, వేసవికాలంలో ఆరు బయట నిద్రిస్తున్న, ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రజలకు సీఐ సూచించారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలి

లక్కిరెడ్డిపల్లి : ఏప్రిల్ 16 ప్రభాతవార్త



అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఇన్చార్జ్ స్టేషన్ అగ్నిమాపక అధికారి రామయ్య పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని గద్దగుండ్ల రాచపల్లిలో అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా మూడవ రోజు అగ్ని ప్రమాదాలపై అవగాహన అవగాహన సదస్సు నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్యాస్ ప్రమాదాలు జరగకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించి అలాగే వివిధ అగ్ని ప్రమాదాలపై మంటలు ఆర్పే పద్ధతులను ప్రజలకు డెమో ద్వారా తెలియజేశారు. అనంతరం అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కొండూరు వెంకట్రామరాజు, చిన్న రెడ్డయ్య రాజు, ముప్పాల గంగరాజు, యన్నపడ్డ వెంకట రమణ, చిన్నప్ప అగ్గిమాబక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరేశలింగం జయంతి వేడుకలు

పీలేరు ఏప్రిల్ 16 ప్రభాతవార్త :



మాట్లాడుతున్న ప్రభు చరణ్

సంఘసంస్కర్త, కవి, బహుముఖ ప్రజ్ఞాశాలి, నవయుగ వైతాళికుడు మన కందుకూరి విరేశలింగం పంతులు అని జిల్లా జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు ప్రభుచరణ్ అన్నారు బుధవారం మండలంలోని చింతపర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో కందుకూరి విరేశలింగం జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కందుకూరి చిత్రపటానికి హెచ్ఎం రెడ్డెప్పరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ఆయన పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రభుచరణ్ మాట్లాడుతూ కందుకూరి స్త్రీల విద్యకై ఉద్యమించారన్నారు. బాలికల పాఠశాలలను ప్రారంభించి మగ పిల్లలతో ఆడ పిల్లలు కలిసి చదువుకుని సహ విద్యా విధానాన్ని ప్రవేశపట్టారన్నారు. ఇలాంటి ఎన్నో మంచి కార్యక్రమాలను చేపట్టిన మహనీయుడు కందుకూరి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, దామోదర, యోగరంజని, రాజేశ్వరి, విద్యార్థులు, సంస్థ సిబ్బంది తదితతులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు ఊరట... రోజుకు రూ.7 పెంపు

పీలేరు ఏప్రిల్ 16 ప్రభాతవార్త :



ఉపాధి పనుల ద్వారా నిర్మించిన నీటి తొట్టె

మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి పథకం పనులు చూసే కూలీలకు వేతనం పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరం నుంచి ఉపాధి కూలీలకు రోజుకు రూ.307 చొప్పున చెల్లించేందుకు శ్రీకారం చుట్టింది. గత ఆర్థిక సంవత్సరంలో రోజుకు రూ.290 వరకు కూలీ గిట్టుబాటు కల్పించింది. తాజాగా ఒక్కో రోజుకు రూ. 7 వరకు పెంచింది. పెంచిన వేతనాలు ఈ నెల 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. జిల్లా వ్యాప్తంగా నీటి కుంటలు, చెరువుల అభివృద్ధి, నీటి తొట్టెల నిర్మాణాలు, పారంపండ్ గుంతలు, తదితర పదులు చేపడుతున్నాం. ఈ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలి అడిగిన వారందరికీ పని కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని వెంకటరత్నం, ఉపాది హామీ పథకం, పీడీ తెలిపారు.

## గణేశ సాయి ఆలయ 13వ వార్షికోత్సవం



విద్యార్థులతో కరెస్పాండెంట్ చక్రపాణి రెడ్డి

వేంపల్లె: ఏప్రిల్ 16 (ప్రభాత వార్త):

స్థానిక శ్రీ చైతన్య హై స్కూల్ ఆవరణంలో ఉన్న శ్రీ గణేశ సాయి ఆలయం 13వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి కుటుంబ సమేతంగా ఆలయంలో సామూహిక సత్య సాయి వ్రతాన్ని ఆచరించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో హాజరై వ్రతంలో పాల్గొన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాలు, వేద పారాయణం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించాయి. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల నృత్య ప్రదర్శనలు, కోలాటం, భక్తి గీతాలు, సాయి లీలా విన్యాసాలు వంటి కార్యక్రమాలతో ఆహ్లాదాన్ని అందించారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు సమష్టిగా ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగ బి. చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ 13 ఏళ్లుగా మా పాఠశాలలో భక్తి శ్రద్ధలతో సాగుతున్న గణేశ సాయి సేవా యాత్ర మరింత విశ్వాసం, సమర్పణతో కొనసాగుతుంది అన్నారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు సంకల్పించారు.

## వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు చంద్రబాబు కృషి

వేంపల్లె ఏప్రిల్, 16(ప్రభాత వార్త):



వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై సిఎం చంద్రబాబు స్పష్టమైన ఆలోచనతో పాటు వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లింల రక్షణ, అభ్యున్నతికి టిడిపి కట్టుబడి ఉందన్నారు. ముస్లింలా మనోభావాలు దెబ్బతినకుండా పార్టీ ఆవిర్భావం నుంచి కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా కేంద్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ఉన్న చంద్రబాబు వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు నిజాయితీగా మద్దతు తెలిపారన్నారు. కానీ వైసిపి దొంగ వైఖరి మాదిరిగా కాదన్నారు. ముస్లిం సమాజం పట్ల చిత్తశుద్ధి, నిజాయితీ కలిగిన గొప్ప ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడని, ఆయనపై వైసిపి నాయకులు చౌకబారు విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ కన్వీనర్ తెలంగాణ వలి, నాయకులు మాబుషరీఫ్, ఫయాజ్, రజాక్, ఇనాయతుల్లా, జబిబుల్లా, తక్కెల షరీఫ్, అబ్దుల్, డా.ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద హై స్కూల్ గుర్తింపు రద్దు

ఎడ్యుకేషన్ ఏప్రిల్ 16 తర్వాతవార్త:

వైయస్సార్ కడప జిల్లా, కమలాపురంలోని వివేకానంద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కు ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, పాఠశాల విద్య, కడప వారు గుర్తింపు రద్దు చేశారు. పదో తరగతి పరీక్షలొ మాస్ కాపీయింగ్ పేపర్ లీకేజ్ వంటి అభియోగాలు ఎదుర్కొన్న కారణంగా గుర్తింపు రద్దు చేసినట్టుగా ఒక ప్రకటన తెలిపారు వివేకానంద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు మరియు జిల్లాలోని ప్రజలకు తెలియజేయునది ఏమనగా, ప్రస్తుతం ఈ పాఠశాల యందు చదువుచున్న విద్యార్థులను ఇతర పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు అదేవిధంగా నూతనంగా ఏ విద్యార్థి కి కూడా అడ్మిషన్ చేయకూడదని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ షంషుద్దీన్ తెలియజేశారు.

